అదనపు బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు పూర్తి

మామిళ్లగూడెం, నవంబర్ 21: అదనపు బ్యాలెట్ యూనిట్లకు కమిషనింగ్ చేపట్టి, నియోజకవర్గాలకు కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేసి కమిషనింగ్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో అదనపు బ్యాలెట్ యూనిట్ల ఆవశ్యకత ఏర్పడిందని, ఈ అదనపు బ్యాలెట్ యూనిట్లకు సోమవారం ఫస్ట్ లెవల్ చెక్ పూర్తి చేసి, మంగళవారం సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేపట్టి, నియోజకవర్గాలకు కేటాయించినట్లు తెలిపారు.

Format C-1

(for Candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the Judgement dated 25th September, 2013 of Hon'ble Supreme Court in WP Civil No.530 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KANDALA UPENDER REDDY**

Father Name : **KANDALA NARSIMHA REDDY**

His postal address bearing house no.1-5, Rajupeta Village, Kusumanchi Mandal, Khammam Dist. Telangana State - 507 159.

Name of the Political Party : **BHARATHA RASHTRA SAMITHI**

Name of the Election : **GENERAL ELECTION OF TSLA-2023**

Name of the Constituency : **113-PALAIR ASSEMBLY CONSTITUENCY**

I, **KANDALA UPENDER REDDY** (name of candidate), a candidate for the above-mentioned election declare for public information the following details about my criminal antecendents :

TABLE

	Pending Criminal Cases			Details about cases of conviction for criminal offences	
S. No.	Name of the Court	Case No.and Status of the case	Section (s) of Acts concerned and brief description of offence (s)	Name of Court & Date (s) of order (s)	Description of Offence (s) & Punishment imposed
a.	FIR No.with and address of police Station concerned	Nill	Nill	Nill	Nill
b.	Case No.with name of the court	Nill	Nill	Nill	Nill
c.	Section (s) of con -cerned Acts/Codes involved (Give no. of the section), e.g.section of IPC,etc.,	Nill	Nill	Nill	Nill
d.	Brief description of offence	Nill	Nill	Nill	Nill
e.	Whether charges have been framed (Mention Yes or No)	Nill	Nill	Nill	Nill
f.	If answer against (e) above is Yes then given the date on which charges were framed	Nill	Nill	Nill	Nill
g.	Whether any Appeal Application for revision has been filed against the proceedings (Mention Yes/No)	Nill	Nill	Nill	Nill
h.	If answer Yes to (g) above is YES, give details and present status of appeal	Nill	Nill	Nill	Nill

I have given full and up-to-date information about all pending criminal cases against me and about all cases of conviction

Sd/ - **KANDALA UPENDER REDDY**
113-Palair Assembly Constituency

దళితులకు సీఎం కేసీఆర్ ప్రత్యేక కానుక

పాలేరుకు దళితబంధు పైలట్ ప్రాజెక్టు

ఎమ్మెల్యే, పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

ఖమ్మం రూరల్, నవంబర్ 21: బీఆర్ఎస్ అధికారంకి వచ్చాక నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి సీఎం కేసీఆర్ దళితబంధు ప్రకటించారని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బీఆర్ఎస్ కార్యాలయం అవరణంలో పార్టీ దళితవిభాగం ఆధ్వర్యంలో, దళిత ఉద్యమ నాయకుడు యాతాకుల భాస్కర్ ఆధ్వర్యంలో దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. దళిత, గిరిజన బిడ్డలు విద్యారంగంలో మరింతగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. నా ఆశయం, నా కోరిక దళిత, గిరిజన బిడ్డలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పాలేరు దళితుల సత్తా చూపెట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తాళ్లూరి జీవన్‌కుమార్, కుక్కల సామేలు, పల్లెపోగు వెంకటేశ్వర్లు, మానుకొండ శ్రీనివాస్, పరుశురాం, కృష్ణ పాల్గొన్నారు.

పాలేరులో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే..

ఎవరెన్ని కుట్రలు పన్నినా.. అంతిమ విజయం బీఆర్ఎస్‌దేనని, పాలేరు గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బైపాస్‌రోడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో తిరుమలయపాలెం మండలం జింకలతండాకు చెందిన 20 కాంగ్రెస్ కుటుంబాలు, ఖమ్మం రూరల్ మండలం పడమటితండాకు చెందిన మరో 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. కారు గుర్తుకు ఓటు వేసి మెజార్టీ అందించాలని ఎమ్మెల్యే వారికి విజ్ఞప్తి చేశారు.

అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

తిరుమలాయపాలెం, నవంబర్ 21: మీకు నిత్యం అందుబాటులో ఉంటానని.. ఆశీర్వదించి గెలిపించాలని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మండలంలోని తిప్పారెడ్డిగూడెం, అజ్మీరతండ, హైదర్‌సాయిపేట, పడమటితండలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచార సభలో మాట్లాడారు. విజిటర్లు వచ్చి పాలేరులో పోటి చేసి ఓట్లు అడుగుతున్నారని, అలాంటి వారి మాయమాటలు నమ్మవద్దన్నారు. మీకు నిత్యం అందుబాటులో ఉండే లోకల్‌గా నేను ఉంటానన్నారు. అనంతరం గిరిజనులతో ఎమ్మెల్యే కందాళ నృత్యాలు చేశారు.

పార్టీలో చేరిన జింకలతండా గ్రామస్తులు

గిరిజనులతో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే కందాళ

రాజుపేటలో కాంక్షిస్తూ కూతురు దీపిక ప్రచారం

కందాళ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

కూసుమంచి, నవంబర్ 21: కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన కూతురు దీపిక కూసుమంచి మండలం రాజుపేట, పెరికసింగారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కందాళకు ఓట్లు వేయాలని కోరారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ వీపీ గౌతమ్

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

మామిళ్లగూడెం, నవంబర్ 21: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ పిలుపునిచ్చారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులు, వయోజనులు, ట్రాన్సజెండర్‌లతో సర్దార్ పటేల్ స్టేడియం నుంచి డీపీఆర్సీ భవనం వరకు చేపట్టిన ర్యాలీని జిల్లా ఎన్నికల అధికారి ప్రారంభించారు. అనంతరం డీపీఆర్సీ భవన సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో సీనియర్ సిటిజన్స్, దివ్యాంగులను వంద శాతం భాగస్వామ్యం చేయాలనే పట్టుదలతో ఎన్నికల సంఘం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో 822 పాఠశాలల్లో 1456 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంధులకు బ్రెయిలి లిపి బ్యాలెట్ అందుబాటులో ఉంచుతున్నామని, వారికి సహాయకుని సౌకర్యం కల్పిస్తున్నట్లు, ఒక్క ఓటరుకు మాత్రమే ఒక్కరు సహాయకునిగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా బ్రెయిలి లిపి ఓటుకు, ఓటరు చైతన్యానికి సంబంధించి పోస్టర్లను జిల్లా ఎన్నికల అధికారి ఆవిష్కరించారు.

మామిళ్లగూడెం, నవంబర్ 21: హోం ఓటింగ్‌లో ఓటరు గోప్యతను పాటించే విధంగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. నగరంలోని కవిరాజ్ నగర్‌లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగులకు, 80 ఏళ్లు పై బడిన వృద్ధులకు భారత ఎన్నికల కమిషన్ ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లా మొత్తం 1634 మంది ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు.

ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎన్నికల శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం, పాలేరు ఎన్నికల జనరల్ అబ్జర్వర్ తుషార్ కాంత మహంతి అన్నారు. మంగళవారం జనరల్ అబ్జర్వర్ స్థానిక ఎస్ఆర్ఎండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం, మహిళా డిగ్రీ కళాశాలలో పాలేరు నియోజకవర్గ పోలింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణను పరిశీలించారు.

పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. ఎస్ఆర్ఎండ్‌బీజీఎన్ఆర్ కళాశాలలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణను జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు.